# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

- ఆమోదం తెలిపిన అధిష్టానం
- నేడు రాజ్‌భవన్‌లో ప్రమాణం?
- బీసీ, ఎస్సీ, రెడ్డి సామాజిక తరగతికి ప్రాధాన్యం
- కీలక శాఖలను వదులుకోనున్న సీఎం
- మంత్రి పదవిని ఆశిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్?
- మంత్రుల శాఖల మార్పులు తథ్యం




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం ఆమోదం తెలిపింది. దీంతో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఆదివారం మధ్యాహ్నం 12.15 నిముషాలకు ముగ్గురు లేదా నలుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుంది. అయితే దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కానీ, గవర్నర్ కార్యాలయం కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఏదైనా కారణాలతో ఈరోజు మంత్రివర్గ ప్రమాణస్వీకారం జరగకుంటే బుధవారం రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని భావిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవులను భర్తీ చేయకపోవడంతో అసమ్మతి పెరిగిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సీఎం ముహూర్తం ఖరారు చేసినట్టు సమాచారం. పోటీ ఎక్కువగా ఉన్న జిల్లాలను పక్కనపెట్టి తక్కువగా ఉన్న జిల్లాల నుంచి ముగ్గురు లేదా నలుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. అందులో బీసీ, ఎస్సీ, రెడ్డి సామాజిక తరగతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అందులో కూడా ఏ జిల్లాకు ప్రాతినిధ్యం లేదో అక్కడి నుంచి మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది.

**ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత**
ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. అందులోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ లాంటి పెద్ద జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఖమ్మం నుంచి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ జిల్లా నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కరీంనగర్ నుంచి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్కకు ప్రాతినిధ్యం లభించింది. అయితే సీఎంను మినహాయిస్తే మహబూబ్‌నగర్ నుంచి ఒకరే మంత్రి ఉండటంతో అక్కడి నుంచి బీసీ సామాజిక తరగతికి చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ పేరు బలంగా వినిపిస్తున్నది. ఆదిలాబాద్ నుంచి జీ వివేక్ వెంకటస్వామి, ప్రేమ్‌సాగర్‌రావు పేర్లు వినిపిస్తున్నా వివేక్ వైపే సీఎం మొగ్గు చూపే అవకాశం ఉందని సమాచారం. నిజామాబాద్ జిల్లా నుంచి పీ సుదర్శన్‌రెడ్డి ఖాయంగా కనిపిస్తున్నది. రంగారెడ్డి జిల్లాకు చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నట్టు సమాచారం. ఆయన ప్రతిపాదనకు సీఎం సానుకూలంగా ఉన్నా సామాజిక సమీకరణాలు అడ్డంగా ఉన్నాయి. దీనితో ఆయనకు మంత్రి పదవి వరించే అకాశం లేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. జనాభా ప్రాతిపదికగా మాదిగ సామాజిక తరగతికి మరో మంత్రి పదవి కావాలంటూ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామేల్, వేముల వీరేశం, కాలే యాదయ్య తదితరులు అధిష్టానాన్నీ, సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా మంత్రి పదవి ఆశిస్తున్నా, ఆ జిల్లా నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు అదే సామాజికతరగతికి చెందిన వారు ఉండటంతో ఆయనకు నిరాశ తప్పేలా లేదు. సీనియర్ నేత జానారెడ్డి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ గెలిచినప్పటికీ సామాజిక సమీకరణాల్లో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరినా, కేసు సుప్రీం కోర్టులో ఉంది. దీనితో ఆయన ఆశలపైనా నీళు పోసినట్టేనని ప్రచారం జరుగుతుంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బీజేపీ మంచాల మండల కార్యశాల కార్యక్రమం



**మంచాల, జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
మంచాల మండల బీజేపీ అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో, మంచాల మండల పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యశాల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 11 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికీ చేర్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదానం, శక్తికేంద్రాల్లో 'రచ్చబండ' వంటి కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రజలకు అందని పథకాలపై మేధోరూపంలో పోరాటం అవసరమని అన్నారు. ఎమర్జెన్సీ అమలుకు 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాల గురించి కూడా నేతలు చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వింజమూరి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, జిల్లా నాయకులు పాండాల జంగయ్య గౌడ్, పాండు, సీనియర్ నాయకులు మెండు వెంకట్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గంట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే యాట. రమేష్, బండి రాజుగౌడ్, యాదగిరి రెడ్డి, ఐలయ్య, రమేష్, రవి రెడ్డి, ఓరుగంటి పూర్ణచంద్ర గౌడ్, ఓరుగంటి వంశీ గౌడ్, జగదీష్, రవి కుమార్, వెంకటేష్, రావుల పవన్, నీళ్ల మహేష్, ఓరుగంటి నాని గౌడ్ లాంటి పలువురు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**చారకొండ,జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
చారకొండ మండల పరిధిలోని గోకారం గేటు సమీపాన గుర్తుతెలియని లారీ ఢీకొట్టింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఉప్పునుంతల మండలం లలితాపూర్ తండాకు చెందిన సరి యా అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు పైలెట్ శ్రీశైలం తెలిపారు అతని పరిస్థితి విషమంగా ఉంది అని తెలిపారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు..



**కడ్తాల్, జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వ దిన వేడుకలను శనివారం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద మౌలానా జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించారు. బక్రీద్ నమాజ్ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదు కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీఐ గంగాధర్, ఎస్ఐ లు వరప్రసాద్, చంద్రశేఖర్ , డీసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వివేకా నందా యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు రాఘవేందర్, నాయకులు బిక్య నాయక్, రామచందర్ నాయక్, బోసు రవి, భాను కిరణ్ తదితరులు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదు కమిటి ఆధ్వర్యంలో అధికారులు, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటి అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావిద్, నాయకులు లాయక్ అలి, జహంగీర్ అలి, జహంగీర్ బాబా, ఆసిఫ్ అలీ, ఇర్షద్, వాహబ్, గౌస్, మహబూబ్ అలి, ఇమ్రాన్, నిజాం ,యూసుఫ్, యూనిస్, సలీం, ఆరీఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బోడకొండలో వైభవంగా దుర్గా భవాని ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**మంచాల, జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
బోడకొండ గ్రామంలో భక్తిశ్రద్ధల నడుమ శ్రీ దుర్గా భవాని అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుక ఘనంగా జరిగింది. బీజేపీ నాయకులు దేవారం నాయక్ ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గోగిరెడ్డి లచ్చిరెడ్డి, వింజమూరి వెంకటరెడ్డి, దన్నె భాషయ్య, పాండాల జంగయ్య, నూకం రాజు, బండి రాజు గౌడ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ ప్రాంగణం భక్తుల కిటకిటలతో ఊరంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వేద మంత్రాల ఉచ్ఛరణ, భజనల ఘోష కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చాయి. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ ప్రతిష్ఠ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. పరమ పవిత్రమైన ఈ వేడుక ఆలయానికి కొత్త శోభను తీసుకువచ్చింది. భక్తుల ఉత్సాహంతో దుర్గాభవాని ఆలయం వెలుగులతో మెరిసింది. ప్రతిష్ఠ అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాద విభజన జరిగింది.

## పెళ్ళికానుకగా పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



**యాచారం,జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
మాల్ గ్రామానికి చెందిన వస్కుల అండాలు రాములు కుమార్తె శివలీల వివాహం సంధ్బంగా పెళ్ళికానుకగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ,జహంగీర్,మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, చిన్నోళ్ల వెంకటయ్య, విహెచ్ పిసి అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,నాయకులు కప్పాటి యాదయ్య, గుడుగుంట్ల రాములు,గుడుగుంట్ల కృష్ణ,గుడుగుంట్ల కుమార్,చిన్నోళ్ల బుచ్చయ్య,కలకొండ పర్వతాలు,కంబాలపల్లి సాయిలు,జాపాల రాములు,ఎర్రం సోమయ్య,జాపాల కృష్ణయ్య,కొప్పుల వెంకటేష్,మిద్దె పెద్ద జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లెల్ల భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ ..

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన : ఖాజా







**కురవి , జూన్ 07 ప్రజా స్వేచ్ఛ**
త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు కురవి వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు . నల్లెల్ల గ్రామంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. పండుగ సందర్భంగా కురవి తో పాటు గ్రామాలు, మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో చేశారు. నల్లేల్ల గ్రామంలో ఈద్గా వద్ద ఎస్.డీ . ఖాజా మరియు ముస్లిం సోదరులు కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

